## కష్టపడి పని చేసిన వారిని పార్టీ గుర్తిస్తుంది

నెల్లూరు,సెప్టెంబర్ 5,(నవభూమి)::కోవూరు నియోజకవర్గ వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్మెన్ గా విడవలూరు మండలానికి చెందిన బెజవాడ వంశీకృష్ణా రెడ్డి నియామిస్తూ.. రాష్ట ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.బెజవాడ వంశీ కృష్ణారెడ్డి కోవూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్మెన్ గా నియమితులైన సందర్భంగా నెల్లూరు నగరం మాగుంట లేఔట్ లోని ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి నివాసంలో కోవూరు నియోజకవర్గ నాయకులు, కార్యకర్తలు కేక్ కట్ చేసి.. సంబరాలు చేసుకున్నారు.ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి బెజవాడ వంశీ రెడ్డికి శుభాకాంక్షలు తెలిపారు. బెజవాడ వంశీ కృష్ణా రెడ్డికి ఎఎంసి పదవి వచ్చిన నేపథ్యంలో పెద్ద సంఖ్యలో నెల్లూరులోని వేమిరెడ్డి నివాసానికి చేరుకున్న విడవలూరు మండల టీడీపీ నాయకులు బాణా సంచాకాల్చి సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ కోసం బెజవాడ వంశీ కృష్ణా రెడ్డి పడ్డ కష్టం పార్టీ గుర్తించిందనన్నారు.కోవూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్మెన్ గా రైతులతో మమేకమై వారికి అండగా వుండాలని ఎఎంసి వంశీరెడ్డికి సూచించారు.అనంతరం కోవూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్మెన్ బెజవాడ వంశీ కృష్ణారెడ్డి మాట్లాడుతూ ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి కృషి ఫలితంగానే తనకు ఎఎంసి పదవి వరించిందని,నిత్యం రైతులకు అందుబాటులో ఉంటూ.. ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి ఆశించినట్లు పదవికి వన్నె తెస్తానన్నారు.ఈ సందర్భంగా ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి,ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డిలకు కృతజ్ఞతలు తెలియజేశారు.తనకు అభినందనలు తెలిపిన కోవూరు నియోజకవర్గ టిడిపి కార్యకర్తలకు ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.



## మన ఆచార సంప్రదాయాలను ప్రతి ఒక్కరూ పాటించి కాపాడాలి



దెందులూరు సెప్టెంబర్ 5 : మన హిందూ ఆచార సంప్రదాయాలను గో మాతల పూజిస్తూ వాటి సంరక్షణకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని భీమడోలు గ్రామపంచాయతీ కార్యదర్శి కాకి వెంకటలక్ష్మి తనుజ అన్నారు. ఏలూరులోని దత్తాత్రేయం రోడ్ లోని ఆల ఆవరణలో ఉన్న గోవులకు తన చిన్నారి కుమార్తెతో కలిసి గో పూజలను కాకి వెంకటలక్ష్మి తనుజ నిర్వహించారు. అనంతరం సాయిబాబా, ఆంజనేయస్వామి, వెంకటేశ్వర స్వామి ఆలయాల్లో ప్రజలందరూ బాగుండాలని స్వామివార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించారు.

## క్రమశిక్షణ, ఉత్తమ విద్యకు కేరాఫ్ అడ్రస్ శ్రీ ఆదిత్య డిగ్రీ కాలేజీ



దెందులూరు సెప్టెంబర్ 5 నవభూమి. : విద్యను వ్యాపారంగా కాకుండా సేవ భావంతో పేద మధ్యతరగతి విద్యార్థులకు సైతం అత్యంత నాణ్యత, క్రమశిక్షణతో విద్యను అందించేందుకు శ్రీ ఆదిత్య విద్యా సంస్థలను ఏర్పాటు చేయడం జరిగిందని శ్రీ ఆదిత్య డిగ్రీ కాలేజీ సంస్థల అధినేత నల్లమిల్లి శేషారెడ్డి అన్నారు. శుక్రవారం ఏలూరులోని కోట దిబ్బ సమీపంలో అగ్రహారం లో ఉన్న శ్రీ ఆదిత్య డిగ్రీ కాలేజీ లో శ్రీ ఆదిత్య డిగ్రీ కాలేజీ ప్రిన్సిపాల్ జి చంద్రరావు, వైస్ ప్రిన్సిపాల్ సుభాష్ లతో కలిసి వారు మాట్లాడుతూ విద్యార్థుల అభివృద్ధి సంక్షేమం ఉన్నత స్థానాలకు పంపించే విధంగా అత్యంత నాణ్యమైన నూతన టెక్నాలజీలతో విద్యార్థులకు అర్థమయ్యే విధంగా ఆకర్షించే విధంగా క్రమశిక్షణతో నూరు శాతం ఉత్తీర్ణతతో తమ సంస్థల్లోని కాలేజీలను నెరవేస్తున్నామని శ్రీ ఆదిత్య డిగ్రీ కాలేజీ యాజమాన్యం తెలిపింది. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ఎంతోమంది విద్యార్థుల ఉన్నత శిఖరాలకు వెళ్లేందుకు శ్రీ ఆదిత్య విద్యాసంస్థలు పనిచేస్తున్నాయని ఆయన తెలిపారు.

## దెందులూరులో మిలాద్ ఉన్ నబీ వేడుకలు



దెందులూరు సెప్టెంబర్ 5 నవభూమి : మహమ్మద్ ప్రవక్త పుట్టినరోజును పురస్కరించుకుని జరుపుకునే మిలాద్ ఉన్ నబి పండుగ మైనార్టీ ముస్లిం సోదరులందరూ సంతోషాన్ని అందించాలని కోరుకుంటూ. మిలాద్ – ఉన్ %–% నబి శుభాకాంక్షలను మైనార్టీ ముస్లిం సోదరులకు శుభాకాంక్షలు చెబుతున్నామని దెందులూరు మాజీ మండల కోఆప్షన్ సభ్యులు, దెందులూరు గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ జిల్లా మైనార్టీ సెల్ నాయకులు షేక్ జహీర్ అహ్మద్, బ్యాంక్ అధ్యక్షులు గారపాటి కొండయ్య చౌదరి, టీడీపీ నాయకులు సంపంగి వేణుగోపాల తిలక్, జిల్లా బీసీ సెల్ జిల్లా నాయకులు ఇప్పిలి వెంకటేశ్వరరావు, గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, తెలుగు విద్యార్థి విభాగం జిల్లా అధ్యక్షులు,రాష్ట్ర యాదవ కార్పొరేషన్ డైరెక్టర్ పెనుబోయిన మహేష్ యాదవ్ ముస్లిం సోదరులకు శుభాకాంక్షలు తెలిపారు.మండలంలోని పలు గ్రామాల్లో ముస్లిం సోదరులకు శుభాకాంక్షలు తెలిపారు

## పందిరిపల్లిగూడెంలో వినాయకుని నిమజ్జనం అన్నదాన కార్యక్రమం



దెందులూరు సెప్టెంబర్ 5 నవభూమి : వినాయక చవితి ఉత్సవాలు గత తొమ్మిది రోజులుగా అంగరంగ వైభవంగా జరిగి ముగిశాయి. కొల్లేరు లంక గ్రామాల్లో కైకలూరు నియోజకవర్గం పందిరిపల్లెగూడెం గ్రామంలో వినాయక చవితి పండుగ సందర్భంగా స్వామి వారి అన్న సమారాధన కార్యక్రమానికి గ్రామ పెద్దలు మరియు కమిటీ ఆహ్వానం మేరకు కొల్లేరు లంక గ్రామాల ఆడపడుచు, కొల్లేరు సంక్షేమ సేవా సమితి చైర్పర్సన్ ముంగర ఉమాదేవి వినాయకునికి ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామివారి దర్శించుకున్నారు అనంతరం భారీ అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు

## ఓనం పండుగ జరుపుకుంటున్న ప్రజలందరికీ శుభాకాంక్షలు

### పుట్టపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి



అనంతపురం సెప్టెంబర్ 05 నవభూమి: కేరళ వాసులకు అత్యంత పవిత్రమైన పండుగ ఓనం పర్వదినం సందర్భంగా పుట్టపర్తి నియోజవర్గం లో నివాసమున్న కేరళ ప్రజలకు ఓనం పండుగ సందర్భంగా పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు. అత్యంత పవిత్రమైన ఓనం పండుగను కేరళ ప్రజలు కుటుంబ సభ్యులతో కలిసి ఎంతో ఆనందంగా జరుపుకోవాలని ఆ దేవుణ్ణి కోరుకొంటున్నానని ,ఈ పండుగను జరుపుకొనే ప్రతి ఒక్కరికీ ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి ఓనం పండుగ శుభాకాంక్షలు తెలిపారు.

### చంద్రబాబు పాలనలో రైతుల జీవితాలు

# అగమ్య గోచరంగా మారాయి

- విత్తనాల నుంచి ఎరువుల వరకు పడరాని పాట్లు
- పంటలు నష్టపోతే ఆదుకోలేని అసమర్థ ప్రభుత్వమిది
- సాగు విస్తీర్ణం తగ్గినా రైతులకు తప్పని యూరియా కష్టాలు
- వైసీపీ అనంతపురం జిల్లా అధ్యక్షుడు అనంత డిమాండ్
- పజాప్రతినిధులు, అధికారుల అండతోనే బ్లాక్ మార్కెట్‌కు యూరియా
- సమస్యలపై ప్రశ్నిస్తే ముఖ్యమంత్రి స్థానంలో ఉండి బెదిరింపులా?
- మాపై కాదు.. మీ వ్యవసాయశాఖ మంత్రి, అధికారులపై కేసులు పెట్టండి
- 2024 ఖరీఫ్, రబీకి ఇన్‌పుట్ సబ్సిడీ, ఇన్సూరెన్స్ అందజేయాలి
- హెచ్ఎల్‌సీ నార్త్, సౌత్ కెనాళ్లకు నీరు విడుదల చేయాలి



అనంతపురం, సెప్టెంబర్ 5 నవభూమి బ్యూరో: ఏ ముహూర్తంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిందో అప్పటి నుంచి రైతాంగం పరిస్థితి అమోమయంగా మారిపోయిందని వైసీపీ అనంతపురం జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి తెలిపారు. విత్తనం నుంచి ఎరువుల వరకు రైతులు పడరాని పాట్లు పడాల్సి వస్తోందన్నారు. శుక్రవారం వైసీపీ జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. చంద్రబాబు ముఖ్యమంత్రి అయ్యాక రైతుల జీవితాలు అగమ్యగోచరంగా మారిపోయాయన్నారు. రైతుల సంక్షేమం గురించి ఆలోచించే పరిస్థితి లేకుండాపోయిందన్నారు. గత ఏడాది ఖరీఫ్, రబీ సీజన్లలో అతివృష్టి, అనావృష్టితో పంటలు దెబ్బతింటే ఇన్సూరెన్స్, ఇన్‌పుట్ సబ్సిడీ అందించలేదని తెలిపారు. ఈ ఖరీఫ్‌లో కూడా పరిస్థితి అలాగే ఉందన్నారు. జూన్ 10వ తేదీ తర్వాత ఆగస్టు 10వ తేదీ వరకు జిల్లాలో వర్షాలు కురవలేదని, ఆదుకోవాల్సిన ప్రభుత్వం పట్టించుకోవడం లేదని మండిపడ్డారు. ఖరీఫ్ సీజన్‌కు ముందు, ఆ తర్వాత ప్రభుత్వాన్ని అప్రమత్తం చేస్తూ రైతుల పరిస్థితి తెలియజేసినా పట్టించుకోలేదని మండిపడ్డారు. సకాలంలో విత్తనాలు, ఎరువులు అందించలేదన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా యూరియా కొరతతో రైతాంగం తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. అనంతపురం జిల్లాలో సాగు విస్తీర్ణం తగ్గినా తగినంత యూరియా ఎందుకు ఇవ్వలేకపోయారని ప్రశ్నించారు. 30 వేల మెట్రికల్ టన్నులు వచ్చాయి.. గతం కంటే ఎక్కువ ఇచ్చాం అని ప్రకటనలకు మాత్రమే పరిమితం అవుతున్నారని, మరి వచ్చిన యూరియా అంతా ఎక్కడకు వెళ్లిందన్నారు. ప్రజాప్రతినిధులు, అధికారుల అండతో డిస్ట్రిబ్యూటర్ల నుంచి ఇతర జిల్లాలు, రాష్ట్రాలకు యూరియా తరలిపోయిందని ఆరోపించారు. రైతాంగం సమస్యలపై ప్రతిపక్షాలు ప్రశ్నించినా, సోషల్ మీడియాలో పోస్టులు పెట్టినా, పత్రికల్లో కథనాలు రాసినా ముఖ్యమంత్రి స్థానంలో ఉండి బెదిరిస్తారా? అంటూ మండిపడ్డారు. ఆగస్టు 10వ తేదీ వరకు వర్షాల జాడే లేకుంటే వచ్చిన యూరియా ఎక్కడకు వెళ్లిందని సూటిగా ప్రశ్నించారు. "మాపై కేసులు పెడతామని బెదిరించడం కాదు.. మీ వ్యవసాయశాఖ మంత్రి, కమిషనర్, జాయింట్ డైరెక్టర్లు, డిస్ట్రిబ్యూటర్లపై కేసులు పెట్టండి. ప్రజాప్రతినిధుల అండ ఉందన్న ధైర్యంతోనే యూరియాను బ్లాక్ మార్కెట్‌కు తరలించేశారు. అంతా అయిపోయాక చిన్న వ్యాపారులపై విజిలెన్స్ అధికారులు దాడులు చేస్తున్నారు. డిస్ట్రిబ్యూటర్లపై ఎందుకు కేసులు పెట్టడం లేదు. బ్లాక్ మార్కెట్‌కు తరలించిన సొమ్ము మీకు కూడా అందిందా? లేకపోతే ఎందుకింత ఉదాసీనంగా ఉన్నారు" అని చంద్రబాబును ప్రశ్నించారు. ఇప్పటికే రాష్ట్రంలో ఏ పంటకూ గిట్టుబాటు ధర కల్పించలేకపోయారని, ఖరీఫ్ సీజన్‌లో ప్రత్యామ్నాయ పంటల సాగుపై కూడా దృష్టి సారించడం లేదన్నారు. హెచ్ఎల్‌సీకు నీరు వస్తున్నా నార్త్, సౌత్ కెనాళ్లను నీరు విడుదల చేయలేదని మండిపడ్డారు. తక్షణం నీరు విడుదల చేయాలని డిమాండ్ చేశారు. అన్నదాతల పట్ల ప్రకృతి చిన్నచూపు చూస్తే ప్రభుత్వం ఉదాసీనంగా వ్యవహరిస్తోందని తెలిపారు. రైతాంగం సమస్యలపై వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఈనెల 9వ తేదీన రెవెన్యూ డివిజన్ కేంద్రాల్లో నిరసన ర్యాలీలు చేపట్టి ఆర్డీఓలకు వినతిపత్రాలు అందించనున్నట్లు చెప్పారు. పెద్ద ఎత్తున రైతులు ర్యాలీలో పాల్గొని ప్రభుత్వానికి బుద్ధి చెప్పాలని కోరారు. అనంతపురం రెవెన్యూ డివిజన్‌కు సంబంధించి సెప్టెంబర్ 9వ తేదీన నగరంలోని జెడ్పీ కార్యాలయం ఎదురుగా ఉన్న వైఎస్ఆర్ విగ్రహం నుంచి ర్యాలీ ప్రారంభమై సప్తగిరి సర్కిల్ మీదుగా ఆర్డీఓ కార్యాలయం వరకు కొనసాగుతుందని అనంత వెంకటరామిరెడ్డి తెలిపారు. అనంతరం ఆర్డీఓకు వినతిపత్రం అందజేయనున్నట్లు చెప్పారు. రైతులు, వైఎస్ఆర్‌సీపీ శ్రేణులు తరలివచ్చి ప్రభుత్వానికి కనువిప్పు కలిగించాలని కోరారు.

## డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ ఆదర్శం స్ఫూర్తిదాయకం




అనంతపురం సెప్టెంబర్,5 నవభూమి: ప్రతి ఉపాధ్యాయుడు, ప్రతి విద్యార్థి ని భవిభారత పౌరునిగా తీర్చిదిద్దడం లో కీలక పాత్ర వహిస్తారని జిల్లా జాయింట్ కలెక్టర్ అభిషేక్ కుమార్ అన్నారు.శుక్రవారం విద్యాశాఖ ఆధ్వర్యంలో శ్రీ సత్యసాయి జిల్లా జగరాజుపల్లి మంగళకర పాఠశాల నందు డా. సర్వేపల్లి రాధాకృష్ణ జయంతిని పురస్కరించుకుని గురుపూజోత్సవం, 2025 కార్యక్రమం ఘనంగా జరిగింది.ఈ సందర్భంగా జిల్లా జాయింట్ కలెక్టర్ అభిషేక్ కుమార్ ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ ఆదర్శప్రాయుడని స్ఫూర్తిదాయకమని అన్నారు. ప్రతి ఉపాధ్యాయుడు, ప్రతి విద్యార్థి విద్యలో నిత్యాన్వేషణలో ఉండి ఉపాధ్యాయులు విద్యార్థులకు బోధన చేయాలని అన్నారు. డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ మంచి ఉపాధ్యాయుడని భారతదేశ రాష్ట్రపతిగా పనిచేసే ఉన్నారని చెప్పారు. సమాజంలో ఉపాధ్యాయునికి ఎంతో గౌరవం ఉంటుందని అన్నారు. ప్రతి ఉపాధ్యాయుడు విద్యార్థులను తీర్చిదిద్దడంలో కీలకపాత్ర వహిస్తారని ప్రతి వ్యక్తికి తప్పక గురువు ఉంటాడని అన్నారు. పిల్లలను భావిభారత పౌరులుగా తీర్చిదిద్దాలంటే ఒక ఉపాధ్యాయునికే సాధ్యమని అన్నారు. ఉపాధ్యాయులు ప్రతి దినం బోధనలో అన్వేషిస్తూ విద్యార్థులకు జ్ఞానాన్ని అందించడం జరుగుతుందని అన్నారు. జ్ఞానాన్ని సంపాదించడానికి ఎన్నో మార్గాలు ఉన్నా ఉపాధ్యాయుడు లేకుండా జ్ఞానాన్ని సంపాదించడం ఉండదని అన్నారు. ఉపాధ్యాయులకు విద్యార్థుల చదువులో బాధ్యత వహించాల్సిన అవసరం ఎంతో ఉంటుందని అన్నారు. ప్రతి ఒక్కరూ గురువుతోనే సమాజంలో ఎలా మెలగాలి ఎలా మాట్లాడాలి అనే అంశాలు నేర్చుకుంటారని చెప్పారు. విద్యార్థులు ప్రతిక్షణం ఉపాధ్యాయులను స్ఫూర్తిగా తీసుకొని ముందుకెళ్లాలని చెప్పారు. ఉపాధ్యాయులు ప్రతిక్షణం కూడా విద్యార్థుల ప్రవర్తనను గమనిస్తూ వారికి మంచి దారిని చూపడం జరుగుతుందని అన్నారు.తన తండ్రి కూడా ఒక ఉపాధ్యాయుడిని ఆయన ద్వారా ఎన్నో విషయాలను తెలుసుకోవడం జరిగిందని అన్నారు. జ్ఞానం ఉంటేనే సమాజంలో గౌరవ మర్యాదలు అందుతాయని అన్నారు. ఉపాధ్యాయుడు ఎల్లవేళలా ఉపాధ్యాయునిగనే ఉంటాడని ఆయనకు సమాజంలో ఎప్పుడు గౌరవ మర్యాదలు అందుతూనే ఉంటాయని అన్నారు. ఉపాధ్యాయుని వృత్తి ఎంతో గౌరవప్రదమైనదని అన్నారు.ఈకార్యక్రమంలో గురుపూజోత్సవం సందర్భంగా ఉపాధ్యాయులను ఉద్దేశించి జిల్లా విద్యాశాఖ అధికారి కృష్ణప్ప సర్వ శిక్ష ప్రాజెక్ట్ డైరెక్టర్ దేవరాజు ఏపీ మాదిగ కార్పొరేషన్ డైరెక్టర్ సద్దలపల్లి గంగాధరప్ప ఏపీ కురుబ, కురుమ కార్పొరేషన్ డైరెక్టర్ శ్రీనివాసులు ఏపీ అర్బన్ ఫైనాన్స్ అండ్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ బుక్య కాలే నాయక్ ఏపీ ట్రైబల్స్ అడ్వైజరీ కౌన్సిల్ సభ్యులు సభావాత్ సోమ్లా నాయక్ ప్రసంగించారు.తొలుత గురుపూజోత్సవం సందర్భంగా జిల్లా జాయింట్ కలెక్టర్ అభిషేక్ కుమార్ ఇతర ప్రముఖులు జ్యోతి ప్రజ్వలన గావించి డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారుకార్యక్రమం చివరిగా గురుపూజోత్సవం 2025 ను పురస్కరించుకొని విద్యారంగమునకు చేసిన విశిష్ట సేవలకు గుర్తింపుగా ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా జిల్లా విద్యాశాఖ అధికారి వారి ఆధ్వర్యంలో జిల్లా స్థాయి ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపిక కాబడిన 71 మంది ఉపాధ్యాయులకు ఘనంగా సత్కరించి జ్ఞాపికలను ప్రశంసా పత్రాలను జిల్లా జాయింట్ కలెక్టర్ అభిషేక్ కుమార్ చేతుల మీదుగా అందజేశారు.ఈకార్యక్రమంలో ఉపాధ్యాయులు అధికారులు పాల్గొన్నారు.

### నేటి సమాజానికి ఆదర్శప్రాయుడు

# డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్

నెల్లూరు,సెప్టెంబర్ 5,(నవభూమి)::నెల్లూరు నగరంలోని చిల్డ్రన్స్ పార్క్ సెంటర్ ఉన్న డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ విగ్రహానికి విక్రమ సింహపురి గణేష్ ఉత్సవ సమితి,బిజెపి నాయకుల ఆధ్వర్యంలో పూలమాలలు వేసి.. ఘన నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా బిజెపి జిల్లా కార్యదర్శి,విక్రమ సింహపురి గణేష్ ఉత్సవ సమితి అధ్యక్షులు ముక్కు.రాధాకృష్ణ గౌడ్ మాట్లాడుతూ డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతి ఉత్సవాన్ని సెప్టెంబర్ 5వ తేదీన దేశవ్యాప్తంగా ఉపాధ్యాయ దినోత్సవంగా జరుపుకుంటారని,అలాగే ఉపాధ్యాయులను గౌరవించుకోవడం విద్యా, సమాజానికి సేవ చేయడం తదితరమైన కృషి రాబోవు తరాలు గుర్తించే విధంగా గణనీయంగా అందరూ కృషి చేయాలన్నారు.అలాగే డాక్టర్ రాధాకృష్ణన్ తెలుగు బ్రాహ్మణ కుటుంబంలో జన్మించి మద్రాస్ ప్రెసిడెంట్ లోని తిరుత్తని ప్రాంతంలో నేటి తిరువల్లూరు జిల్లాలో జన్మించారని,ఆయన బాల్యమంతా తిరుత్తని తిరుపతి ప్రాంతాల్లో గడిచిందని తెలిపారు. అనంతరం కలకత్తా యూనివర్సిటీ, ఆంధ్ర యూనివర్సిటీ వంటి వాటిలో వి.సిగా పనిచేశారని ఆక్స్ఫర్డ్ యూనివర్సిటీలో సైతం ఆయన పని చేశారని 1931లో నైట్ ఫుడ్, 1954లో భారతరత్న, 1963 లో ఆర్డర్ ఆఫ్ మెరిట్ అనే అవార్డులను ఆయన దక్కించుకున్నారని అలాగే భారత దేశంలో దేశ తొలి ఉపాధ్యక్షుడిగా 1952 నుంచి 62 వరకు రెండవ అధ్యక్షుడిగా 62 నుంచి 67 వరకు ఆయన సేవలందించారని తెలిపారు.అలాగే ఆయన అనేక రచనలు చేశారని శాస్త్ర సాంకేతిక రంగాల పట్ల తత్వ శాస్త్రాల పట్ల ఆయనకు మక్కువ ఎక్కువ అని విద్యారంగానికి ఎనలేని కృషి చేశారని ఆయన చేసిన కృషికి ఫలితంగా విద్యార్థి ఉపాధ్యాయ రంగాలు ఆయన్ని ప్రతి సంవత్సరం సెప్టెంబర్ 5వ తేదీన ఆయన జయంతి సందర్భంగా ఘన నివాళులర్పించి స్మరించుకోవడం జరుగుతుంది అని అన్నారు.1975 ఏప్రిల్ 17వ తేదీన ఆయన మృతి చెందారని ఆయన మృతి భారతదేశానికి తీరని లోటని తెలిపారు.ఈ కార్యక్రమంలో బిజెపి బాలాజీ నగర్ మండల అధ్యక్షుడు మింగా కిరణ్ కుమార్,విక్రమ సింహపురి గణేష్ ఉత్సవ సమితి నాయకులు కిలారి నాగూర్ స్వామి,జీకే నాయుడు,డాంగే నాయుడు,సుబ్బు,రాములు ఇతర కమిటీ సభ్యులు,తదితరులు పాల్గొన్నారు.




## వైభవంగా గణనాథుని అన్న సమారాధన



దెందులూరు సెప్టెంబర్ 5 నవభూమి : ఏలూరు స్థానిక 12 వ డివిజన్,దక్షిణపు వీధి లో తేజేష్ యూత్ వారి ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా గణనాథుని వేడుకలను ఘనంగా నిర్వహిస్తున్నారు.డివిజన్లో ఉన్న భక్తులు పాల్గొని పిండి వంటలతో వండిన ఉండ్రాళ్ళు,హారది,పులిహోర,క్షీరన్నం,చక్కెర పొంగలి,పాయసాలతో,అరటిపళ్ళు,కొబ్బరికాయలు,పువ్వులు,పసుపు,కుంకుములతో మండపాలకు విచ్చేసి మొక్కులను తీర్చుకున్నారు.ఈ నేపధ్యంలోనే శుక్రవారం నాడు అఖండ అన్న సమారాధన నిర్వహించారు.పండు మాట్లాడుతూ 7 వ తేదీన ఘనంగా గణపతుని నిమజ్జనం ఉంటుందని భక్తులందరూ పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.

## పోతునూరులో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను అందిస్తున్న బ్యాంక్ అధ్యక్షుడు మోహన్ గ్రామా పార్టీ అధ్యక్షులు లక్ష్మణ్



దెందులూరు సెప్టెంబర్ 5 నవభూమి : తెలుగుదేశం కూటమి ప్రభుత్వం పేద ప్రజల వైద్యానికి ఎన్టీఆర్ వైద్య సేవ ద్వారా వైద్య సేవలు అందిస్తూనే పేద మధ్య తరగతి ప్రజలను ఆదుకునేందుకు సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా సహాయం అందిస్తున్నామని పోతునూరు సహకార సంఘం బ్యాంకు సొసైటీ అధ్యక్షులు బొడ్డేటి మోహన్ బాబు, పోతునూరు గ్రామ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు నున్న లక్ష్మణ్ బాబు అన్నారు. శుక్రవారం దెందులూరు మండలం పోతునూరు గ్రామంలో దెందులూరు శాసనసభ్యులు చింతమనేని ప్రభాకర్ ఆదేశాలతో ఇటీవల గ్రామానికి చెందిన ఒక మహిళకు సీఎం రిలీఫ్ ఫండ్ 30 వేల రూపాయల బాండును తెలుగుదేశం పార్టీ మండల ఉపాధ్యక్షులు తలారి దన్యకుమార్, బీసీ సెల్ నాయకులు డొక్కు వెంకటేశ్వరరావు, సీనియర్ నాయకులు అప్పారావు, పార్టీ నాయకులు కార్యకర్తలతో కలిసి సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు బాండును అందించారు అనంతరం గ్రామంలో నూతనంగా వచ్చిన స్మార్ట్ రేషన్ కార్డులను అందజేశారు

## 42 డివిజన్‌లో అన్నసంతర్పణ



దెందులూరు సెప్టెంబర్ 5 నవభూమి : ఏలూరు స్థానిక 42వ డివిజన్ లో కార్పొరేటర్ అర్జీ నాగేశ్వరరావు సత్యవతి వారి ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా గణనాథుని వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ నేపథ్యంలోనే శుక్రవారం నాడు అఖండ అన్న సమారాధన చేశారు.డివిజన్ లో ఉన్న భక్తులు అశేష ప్రజానీకం పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేశారు.కమిటీ వారికి సహకరించిన అందరికీ అర్జీ నాగేశ్వరరావు సత్యవతి కృతజ్ఞతలు తెలిపారు.

## అప్స ఆధ్వర్యంలో ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు

### ముఖ్యఅతిథిగా హాజరైన విబిఆర్

నెల్లూరు,సెప్టెంబర్ 5,(నవభూమి)::ఆంధ్రప్రదేశ్ ప్రైవేట్ స్కూల్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు.నెల్లూరు నగరంలోని ఎన్టీఆర్ నగర్ ఉన్న జిఎస్ ఆర్ కళ్యాణ మండపంలో జరిగిన ఈ వేడుకలకు జిల్లా కలెక్టర్ ఓ ఆనంద్,నగరపాలక సంస్థ కమిషనర్ నందన్ పలువురు ప్రముఖులతోపాటు నారాయణ విద్యాసంస్థల జనరల్ మేనేజర్ వేమిరెడ్డి విజయభాస్కర్ రెడ్డి హాజరయ్యారు.ఈ సందర్భంగా అప్స నాయకులు వారిని ఘనంగా శాలువాలతో సత్కరించి సన్మానించారు. అనంతరం విజయ భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ ఉపాధ్యాయులు దేశానికి మార్గదర్శకులన్నారు. నవ సమాజ నిర్మాణంలో గురువులు కీలక పాత్ర పోషిస్తారని చెప్పారు.దేశ మాజీ రాష్ట్రపతి స్వర్గీయ డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతిని మనం ఉపాధ్యాయ దినోత్సవంగా జరుపుకోవడం గర్వకారణం అన్నారు.ఉపాధ్యాయ వృత్తి నుండి దేశ అత్యున్నత రాష్ట్రపతి స్థాయి కి ఎదిగిన సర్వేపల్లి రాధాకృష్ణన్ ను నేటితరం ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు.విద్యార్థులు క్రమశిక్షణతో మెలుగుతూ మంచి చదువులు చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ ప్రైవేట్ స్కూల్స్ అసోసియేషన్ సభ్యులు, ఉపాధ్యాయులు,తదితరులు పాల్గొన్నారు.



నవభూమి
www.navabhoomidaily.in
6 విజయవాడ
శనివారం
06 సెప్టెంబర్ 2025



## టంగుటూరు శ్రీ చైతన్య హై స్కూల్లో ఘనంగా గురుపూజోత్సవ దినోత్సవం

**టంగుటూరు, ప్రకాశం జిల్లా, నవభూమి :** స్థానిక టంగుటూరు పంచాయతీ పరిధిలో ఉన్న శ్రీ చైతన్య హై స్కూల్ నందు గురుపూజోత్సవ దినోత్సవం ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఎన్ . వెంకయమ్మ, కరస్పాండెంట్ వి.వి రమణ, డైరెక్టర్ వి.వి రాజసింహ, తదితర ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు అందరు పాల్గొన్నారు. పాఠశాల విద్యార్థిని, విద్యార్థులు వారి ఉపాధ్యాయులకు గురుపూజ చేయడం జరిగినది. కార్యక్రమంలో ఆనవాయితీగా డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ గారి చిత్రపటానికి పూలమాలలు వేసి జ్యోతి ప్రజ్వలన చేసి పూజా కార్యక్రమాన్ని ప్రారంభించారు. డైరెక్టర్ వి.వి రమణ మాట్లాడుతూ సర్వేపల్లి లాంటి గొప్ప గురువు ప్రపంచానికే ఆదర్శం, వారి ఔన్నత్యాన్ని పిల్లలకు తెలియపరిచారు. ప్రధానోపాధ్యాయురాలు వెంకాయమ్మ మాట్లాడుతూ సర్వేపల్లి ఉపాధ్యాయ వృత్తి నుండి రాష్ట్రపతి వరకు కూడా ఆయన ప్రయాణం ఉపాధ్యాయ వృత్తికి వన్నెతెచ్చినటువంటిదని పెర్కొన్నారు. పిల్లలకు ఉపాధ్యాయులు పట్ల గౌరవ మర్యాదలు, ఉపాధ్యాయ వృత్తి సమాజంలో ఎంత గొప్పదో వివరించి తెలియపరిచారు. ఉపాద్యాయ వృత్తి పవిత్రమైనదని అందుకే గురువును దైవంతో బావిస్తుంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా సీనియర్ ఉపాధ్యాయులు హిందీ పండిట్ కె. బ్రహ్మం, మదర్ టీచర్ కె .అమల ఇద్దరి దంపతులను పాఠశాలలో గౌరవ సత్కారం చేయడం జరిగినది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులను చదువుతో పాటు చాలా మంచి విద్యార్థులుగా వినయము, విధేయత చూపించేవారిగా ఒక్క పాఠశాలలో ఉపాధ్యాయులు మాత్రమే నేర్పించి సమాజానికి అందిస్తున్నారని పేర్కొన్నారు. కార్యక్రమంలో విద్యార్థులందరూ గురుపూజలో పాల్గొని గురువుల ఆశీర్వాదాలు తీసుకొని సంతోషించారు.

## సర్వేపల్లి రాధాకృష్ణన్ సేవలు చిరస్మరణీయం



**నెల్లూరు,సెప్టెంబర్ 5, (నవభూమి)::**భారత మాజీ రాష్ట్రపతి సర్వేపల్లి రాధా కృష్ణన్ సేవలు చిరస్మరణీయమని కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి కొనియాడారు. జాతీయ ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా నెల్లూరు నగరంలోని విపిఆర్ నివాసంలో డాక్టర్ సర్వేపల్లి రాధా కృష్ణన్ చిత్రపటానికి పూమాల వేసి ఘన నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా సర్వేపల్లి రాధాకృష్ణన్ సేవలను గుర్తు చేసుకున్నారు.విశిష్ట తత్వవేత్త, విద్యావేత్త,రాజనీతిజ్ఞుడిగా భారతీయ తత్వశాస్త్రాన్ని ప్రపంచానికి చాటిన గొప్పవ్యక్తి అని కొనియాడారు.ఆయన చేసిన బోధనలు, విద్యారంగంలో ఆయన చేసిన కృషి, వినయంతో కూడిన స్వభావం నేటి సమాజానికి స్ఫూర్తిదాయకమన్నారు.ఈ కార్యక్రమంలో కోడూరు కమలాకర్ రెడ్డి,కోవూరు మండల పార్టీ అధ్యక్షులు కొల్లారెడ్డి సుధాకర్ రెడ్డి,మాజీ అధ్యక్షులు ఇంత మల్లారెడ్డి,జొన్నవాడ ఆలయ చైర్మన్ తిరుమూర్ అశోక్ రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయులకు ఘనసన్మానం




**దెందులూరు సెప్టెంబర్ 5 నవభూమి :** గురుపూజోత్సవంగా జరుపుకున్నారు .ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులను గౌరవ మర్యాదలతో సాంప్రదాయ పద్ధతిలో లిఎడ్ల బండిలి మీద లివిద్యార్థులు బండిని లాగుతూలి సభా వేదిక వద్దకు తీసుకువచ్చారు. మంచి సమాజాన్ని తయారు చేయడానికి మూలం విద్యార్థులను తయారుచేసే లిగురువులనులి అభినందించుకోవడం ఆనందదాయకమని విద్యార్థులు తెలియజేశారు. కార్యక్రమంలో సర్వేపల్లి రాధాకృష్ణ చిత్రపటానికి దీపారాధన పుష్పమలాంకృతులు చేసి నివాళులు అర్పించారు. కళాశాల వ్యవస్థాపకులు లిసుబ్బిశెట్టి సత్యనారాయణలి గారిని గుర్తు చేసుకుని వారి చిత్రపటానికి అభినందనలు తెలిపారు. అనంతరం విద్యార్థులు లినృత్యలి ప్రదర్శనతో విద్యార్థులను ఆనందపరిచారు. కళాశాలలో పనిచేస్తున్న గురువులను విద్యార్థులు లిపాద పూజలి చేసి సన్మానించారు. ఉపాధ్యాయులు ఎల్లప్పుడూ విద్యార్థిగా నూతన పద్ధతులు తెలుసుకుంటూ విద్యార్థుల యొక్క మానసిక పరిస్థితి దృష్టిలో పెట్టుకుని బోధన చేస్తే విద్యార్థులు నూటికి నూరు శాతం ఉత్తీర్ణులై వారి భవిష్యత్తులో మంచి ఫలితాలు పొందడానికి అవకాశం ఉంటుందని తెలియజేశారు. కళాశాల కరస్పాండెంట్ దంపతులు కేక్ కట్ చేసి లిగురుపూజోత్సవలి శు భాకాంక్షలు తెలియజేశారు.

## మిలాద్-ఉన్-నబీ సందర్భంగా అనాథలకు స్వీట్స్, పండ్లు పంపిణీ

### దోస్తీ ఫౌండేషన్ చైర్మన్ మహబూబ్




**ఒంగోలు,సెప్టెంబర్ 5 (నవభూమి):**మిలాద్-ఉన్-నబీ జన్మదిన వేడుకల సందర్భంగా దోస్తీ ఫౌండేషన్ చైర్మన్ షేక్ మహబూబ్ ఆధ్వర్యంలో బొమ్మరిల్లు అనాథాశ్రమంలో పేద అనాథ పిల్లలకు స్వీట్స్, పండ్లు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా మహబూబ్ మాట్లాడుతూ, "హజ్రత్ మొహమ్మద్ ప్రవక్త బోధించిన నిజాయితీ, కరుణ, సమానత్వం విలువలను మనమందరం ఆచరించాలి. ఆయన చూపిన మార్గం యావత్ ప్రపంచానికి ఆదర్శనీయమైంది" అని పేర్కొన్నారు.కార్యక్రమంలో బొమ్మరిల్లు నిర్వాహకులు షేక్ ఖాసీం, మారెళ్ల సుబ్బారావు, నత్తల శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## పొగాకు నిల్వల కొనుగోలు వేగవంతం చేయాలని మంత్రి అచ్చెన్నను కోరిన ఎమ్మెల్యే ఏలూరి

**పర్చూరు, సెప్టెంబర్ 5 (నవభూమి)** బర్లీ పొగాకు కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేసి రైతులకు అండగా నిలవాలని ప్రగల్బన చేసినట్లు ప్రగల్ధూరు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు తెలిపారు. శుక్రవారం ఆయన వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడిని కలసి రైతుల సమస్యలపై చర్చించారు.ఈ సందర్భంగా ఏలూరి మాట్లాడుతూ ఇప్పటివరకు రూ.110 కోట్ల విలువైన బర్లీ పొగాకు కొనుగోలు జరగగా, రూ.54 కోట్లు ఇప్పటికే రైతుల ఖాతాల్లో జమయ్యాయని తెలిపారు. యూరియా సరఫరా, గోదాముల ఏర్పాటుపై చర్యలు వేగవంతం చేయాలని కోరారు. రైతులకు ప్రత్యామ్నాయ పంటలైన మొక్కజొన్న, శనగ, కంది, మినుము, పెసర విత్తనాలను సబ్సిడీపై అందించాలని విజ్ఞప్తి చేశారు.గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తములో అశోక్ రెడ్డి కూడా ఈ సమావేశంలో పాల్గొని నల్ల బర్లీతో పాటు తెల్ల బర్లీ పొగాకు సైతం కొనుగోలు చేయాలని మంత్రిని అభ్యర్థించారు.



# ఉపాధ్యాయులకు సెల్యూట్

- ఉపాధ్యాయ వృత్తి ఎంతో పవిత్రమైనది
- అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి వేంకటేశ్వర ప్రసాద్
- జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి
- కూటమి ప్రభుత్వం విద్యాభివృద్ధిని ప్రోత్సహిస్తోంది




**అనంతపురం,సెప్టెంబర్ 05 నవభూమి బ్యూరో:** ఎంతో పవిత్రమైన ఉపాధ్యాయ వృత్తిని చేస్తున్న ఉపాధ్యాయులు అందరికీ సెల్యూట్ చేస్తున్నామని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్ పేర్కొన్నారు. అఅనంతపురం నగరంలో ఉన్న ఆర్ట్స్ కళాశాలలోని డ్రామా హాల్ లో శుక్రవారం ఉపాధ్యాయ దినోత్సవం - 2025 సందర్భంగా నిర్వహించిన గురు పూజోత్సవం కార్యక్రమం అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి వేంకటేశ్వర ప్రసాద్ అధ్యక్షతన నిర్వహించగా.. కార్యక్రమంలో జడ్పీ చైర్ పర్సన్ బోయ గిరిజమ్మ, జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, తదితరులు పాల్గొన్నారు. ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించగా, భారతరత్న డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి ఎమ్మెల్యే, జడ్పీ చైర్పర్సన్, జిల్లా కలెక్టర్, తదితరులు పూలమాలలు సమర్పించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ముందుగా ఉపాధ్యాయులందరికీ శుభాకాంక్షలు తెలుపుతూ, గురు పూజోత్సవం కార్యక్రమంలో పాల్గొనడం, ఉత్తమ ఉపాధ్యాయులను సన్మానించుకోవడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. తాను జిల్లాలో సుమారు 100 గ్రామాలు తిరిగి ఉంటానని, ఎంతో మారుమూల గ్రామాల్లో కూడా ఉపాధ్యాయులు విధులు నిర్వహిస్తున్నారని, అందరికీ వందనాలు తెలుపుతూ, ఎన్నికల నిర్వహణలో ఎంతో మంచి సేవలు చేశారని కొనియాడారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రిఫార్మ్స్, రేషనలైజేషన్, యుడైస్, బడిబయట ఉన్న బడి ఈడు పిల్లలు అందరినీ బడిలో చేర్చే కార్యక్రమాలు అమలు చేస్తున్నాయని, ప్రతి పిల్లలను బడిలో ఉండాలని చేసే కృషికి మీరందరూ యోధులుగా, సైనికులుగా పనిచేస్తున్నారని, ఉపాధ్యాయులు అందరికీ అవసరమైన సహాయ సహకారాలు అందిస్తామని, ఈ కార్యక్రమంలో అందరూ కలిసి కట్టుగా కృషి చేద్దామని తెలిపారు. ఏదైనా ఒక ప్రొఫెషన్ కోర్సు వారు అదే విభాగంలో నిష్ణాతులు చేస్తారని, అదే ఉపాధ్యాయులు ఐతే డాక్టర్లు, ఇంజనీర్లు, సైంటిస్టులు, రాజకీయ నాయకులు తదితరులను తయారు చేస్తారని, ఎంతో పవిత్రమైన వృత్తి ఉపాధ్యాయ వృత్తి అని తెలిపారు. రేషనలైజేషన్ మన జిల్లాలో చక్కగా చేశారని కొనియాడారు. కలెక్టర్ గా తాను తొందర్లోనే స్కిల్ డెవలప్మెంట్ అధికారితో కలిసి కార్యాలయ పని వేళల అనంతరం ఔత్సాహిక జాబ్ ఆస్పిరెంట్స్ కు మార్గదర్శనం కొరకు ఒక గంట జూమ్ కాన్ఫరెన్స్ నిర్వహిస్తానని, అందులో గ్రామీణ ప్రాంతం నుండి కూడా ఎవరైనా పాల్గొనవచ్చని, అక్కడ అడిగే ప్రశ్నలు, జవాబులను ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ద్వారా వీడియోలు తయారు చేస్తామని, తద్వారా ఒక పుస్తకాన్ని విడుదల చేస్తానని తెలిపారు. విద్యారంగంలో మరిన్ని మంచి మార్పులు తీసుకువచ్చేందుకు కృషి చేయాలన్నారు.ఈ సందర్భంగా జడ్పీ చైర్పర్సన్ మాట్లాడుతూ డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ గారి జయంతి సందర్భంగా ఉపాధ్యాయ దినోత్సవం జరుపుకోవడం సంతోషమన్నారు. విద్యార్థులకు క్రమశిక్షణ నేర్పుతూ విజ్ఞానాన్ని పెంపొందిస్తున్న గురువులు ఎంతో గొప్పవారని, ఉపాధ్యాయులకు సమాజంలో గొప్ప స్థానం ఉందని, వారు ఎంతోమంది విద్యార్థులను తీర్చిదిద్దుతున్నారు. ఉత్తమ అవార్డులు పొందిన వారికి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి వేంకటేశ్వర ప్రసాద్ మాట్లాడుతూ పూర్వజన్మ సుకృతం ఉంటేకానీ టీచర్ బాధ్యత దొరకదని, దీనితో ఎంతోమంది గొప్ప గొప్పవారిని తీర్చిదిద్దే అవకాశం ఉంటుందన్నారు. కలెక్టర్ ను కానీ, ప్రజా ప్రతినిధులను, అధికారులను తదితర గొప్ప గొప్ప వారిని తీర్చిదిద్దే గొప్ప దేవుళ్ళు ఉపాధ్యాయులు అని పేర్కొన్నారు. ఎంతోమంది దేశానికి ఉపయోగపడేవారిని తయారు చేసే వారు ఉపాధ్యాయులు అని, ఉపాధ్యాయులుగా పని చేయడం ఎంతో అదృష్టం అన్నారు. ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా 85 మందికి ఉత్తమ ఉపాధ్యాయుల అవార్డు రావడం సంతోషకరమన్నారు. సీఎం చంద్రబాబు నాయుడు, విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ కి గురువులు అంటే ఎంతో ప్రేమ అని, ఉపాధ్యాయులకు సంబంధించిన ఆర్థిక అంశాలను తొందరగా ఇస్తుందని తెలియజేశారు. ప్రస్తుత కూటమి ప్రభుత్వం విద్యాభివృద్ధికి ప్రోత్సహించే దిశలో అనేక పథకాలు కార్యక్రమాలు అమలు చేస్తోందన్నారు. మంచి నాణ్యతగా డొక్కా సీతమ్మ మధ్యాహ్న బడి భోజనంను సన్న బియ్యంతో రుచికరమైన భోజనం అందిస్తోందని, అలాగే సర్వేపల్లి రాధకృష్ణ విద్యార్థి మిత్ర కిట్లు పుస్తకాలు, షూ, నోట్ పుస్తకాలు, బ్యాగ్ తదితరాలు కలిగిన వాటిని పాఠశాల ప్రారంభ దశలోనే అందించామని తెలిపారు. తల్లికి వందనం పథకం కింద ఒక కుటుంబంలో ఎంతమంది చదువుకునే పిల్లలు ఉంటే అందరికి వర్తించేలా విద్యను ప్రోత్సహిస్తూ 15 వేల రూపాయలను అందించామని తెలిపారు. అనంతపురం నియోజకవర్గంలో 5 స్కూల్స్ అప్గ్రేడ్ చేశారని, ఇందుకు కలెక్టర్, డిఈఓకి ధన్యవాదాలు తెలిపారు.అనంతరం ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికైన వారిని ఎమ్మెల్యే, జడ్పీ చైర్పర్సన్, జిల్లా కలెక్టర్ శాలువా కప్పి సన్మానించారు. ఈ కార్యక్రమంలో డిఈఓ ప్రసాద్ బాబు, సమగ్ర శిక్ష ఏపిసి శైలజ, ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

### పేదలకు వైద్య విద్యను

# దూరం చేసేందుకు చంద్రబాబు కుట్ర

- వైఎస్ఆర్ తెచ్చిన ఆరోగ్యశ్రీ దేశానికే రోల్‌మోడల్
- వైఎస్ జగన్ హయాంలోనే రూ.25 లక్షల వరకు ఉచిత వైద్యం
- 3257 వ్యాధులకు ఆరోగ్యశ్రీ పథకం ద్వారా చికిత్స అందించాం
- ఆరోగ్యశ్రీ ఇన్సూరెన్స్ పరిధిలోకి వెళ్తే పేద ప్రజలకు తీవ్ర నష్టం
- కేబినెట్ నిర్ణయాలను తక్షణం ఉపసంహరించుకోవాలి
- లేనిపక్షంలో ప్రజాసంఘాలు, ఇతర పక్షాలతో ప్రజా ఉద్యమం చేస్తాం
- వైసీపీ అనంతపురం జిల్లా అధ్యక్షుడు అనంత వెంకటరామిరెడ్డి స్పష్టీకరణ



**అనంతపురం, సెప్టెంబర్ 05 నవభూమి బ్యూరో:** రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు తన బినామీలు, అనుచరులకు కట్టబెట్టేందుకే మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణ చేస్తున్నారని వైసీపీ అనంతపురం జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి మండిపడ్డారు. రాష్ట్రంలో పేదలకు వైద్య విద్యను దూరం చేసే కుట్రలో భాగంగానే కేబినెట్ నిర్ణయాలు ఉన్నాయన్నారు. శుక్రవారం వైసీపీ జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక 15 నెలలుగా ప్రజా వ్యతిరేక విధానాలు తీసుకుంటోందన్నారు. "పేదలకు కార్పొరేట్ వైద్యాన్ని చేరువ చేయడానికి డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి ఆరోగ్యశ్రీ పథకాన్ని తీసుకొచ్చారు. ఆ తర్వాత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సీఎం అయ్యాక విద్య, వైద్యానికి అత్యధిక ప్రాధాన్యత ఇచ్చారు. మధ్య తరగతి కుటుంబాలు ఇప్పటి వరకు రష్యా, ఫిలిప్పీన్ వంటి దేశాలకు వెళ్లి వైద్య విద్య అభ్యసించే పరిస్థితి ఉండేవి. ఇలాంటి తరుణంలో వైద్య విద్యకు పెద్దపీట వేస్తూ రాష్ట్రంలో 17 మెడికల్ కళాశాల ఏర్పాటుకు వైఎస్ జగన్ శ్రీకారం చుట్టారు. వైసీపీ హయాంలోనే విజయనగరం, ఏలూరు, రాజమహేంద్రవరం, మచిలీపట్నం, నంద్యాల కళాశాలలు ప్రారంభించి 750 ఎంబీబీఎస్ సీట్లు అందుబాటులోకి తెచ్చారు. తాజాగా కూటమి ప్రభుత్వం 10 మెడికల్ కళాశాలలను ప్రైవేట్‌పరం చేయడానికి కేబినెట్ నిర్ణయం తీసుకోవడం దారుణం. దీన్ని వ్యతిరేకిస్తున్నాం. చంద్రబాబు ఎప్పుడు అధికారంలోకి వచ్చినా ప్రైవేటీకరణ వైపే అడుగులు వేస్తారు. తన కేబినెట్‌లో ఉన్న మంత్రి నారాయణ, విద్యా సంస్థలు నడుపుతున్న వారికి మెడికల్ కళాశాలలను ధారాదత్తం చేయడానికి ప్రయత్నం చేస్తున్నారు. పులివెందుల మెడికల్ కళాశాలకు మంజూరైన అనుమతులను కూడా ఈ ప్రభుత్వం రద్దు చేసింది. వెంటనే కేబినెట్ నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలి. ప్రభుత్వ ఆధ్వర్యంలోనే మెడికల్ కళాశాలలు నిర్వహించాలి. వాస్తవానికి 2019 వరకు రాష్ట్రంలో 11 ప్రభుత్వ మెడికల్ కళాశాలలు మాత్రమే ఉండి అందులో 2185 ఎంబీబీఎస్ సీట్లు మాత్రమే ఉండేవి. వైఎస్ జగన్ సీఎం అయ్యాక 2550 ఎంబీబీఎస్ సీట్లు సమకూర్చేలా 17 మెడికల్ కళాశాలలకు శ్రీకారం చుడితే వాటిలో 10 కళాశాలలను ఈ ప్రభుత్వం ప్రైవేట్ పరం చేస్తోంది. ఉమ్మడి అనంతపురం జిల్లాలోని పెనుకొండలో నిర్మాణంలో ఉన్న కళాశాలను కూడా పీపీపీ పేరుతో ప్రైవేట్‌కు అప్పగిస్తోంది. వైఎస్ రాజశేఖరరెడ్డి పేదలకు వైద్యాన్ని చేరువ చేయడం కోసం తెచ్చిన ఆరోగ్యశ్రీ పథకం దేశానికే రోల్ మోడల్‌గా నిలిచింది. 2019 వరకు 1059 వ్యాధులకు ఆరోగ్యశ్రీ ద్వారా చికిత్సలు అందిస్తే వైఎస్ జగన్ సీఎం అయ్యాక 3257 వ్యాధులకు చికిత్సలు అందించారు. కోవిడ్ వంటి పరిస్థితుల్లో ఆరోగ్యశ్రీ అండగా నిలిచింది. గతంలో రూ.3 లక్షల వరకు ఆదాయం ఉన్న వారికి మాత్రమే ఆరోగ్యశ్రీ వర్తిస్తే జగన్ హయాంలో దాన్ని రూ.5 లక్షల ఆదాయం ఉన్న వారికి కూడా అందజేశారు. ఆరోగ్యశ్రీ పథకం కవరేజీ కూడా రూ.25 లక్షల వరకు అందజేసిన ఘనత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిది. ఇప్పుడు ఆరోగ్యశ్రీ పథకాన్ని బీమా కిందకు తీసుకొస్తే పేద, మధ్య తరగతి ప్రజలకు తీవ్ర నష్టం వాటిల్లుతుంది. ఇప్పటికైనా ప్రభుత్వం తన నిర్ణయాలను మార్చుకోకపోతే ప్రజా సంఘాలు, ఇతర పార్టీలతో కలిసి ఉద్యమిస్తాం" అని అనంత వెంకటరామిరెడ్డి స్పష్టం చేశారు.

## డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్‌ని ఆదర్శంగా తీసుకోవాలి

- నారాయణ విద్యాసంస్థల జనరల్ మేనేజర్ వేమిరెడ్డి విజయభాస్కర్ రెడ్డి
- నారాయణలో ఘనంగా గురుపూజోత్సవ వేడుకలు

**నెల్లూరు,సెప్టెంబర్ 5, (నవభూమి)::**ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా నెల్లూరు నగరంలోని స్థానిక హరినాధపురం నారాయణ జూనియర్ కళాశాలలో శుక్రవారం గురుపూజోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా నారాయణ విద్యాసంస్థల జనరల్ మేనేజర్ వేమిరెడ్డి విజయభాస్కర్ రెడ్డి హాజరై ఉపాధ్యాయులను, అధ్యాపకులను పూలమాలలు, శాలువాలతో ఘనంగా సత్కరించి.. సన్మానించారు.విద్యార్థుల బంగారు భవిష్యత్తుకు బాటలు వేయడంలో,సమాజ నిర్మాణంలో గురువులది గొప్ప పాత్ర అని వారి సేవలను కొనియాడారుఉపాధ్యాయ వృత్తిలో ఉంటూ దేశానికి రాష్ట్రపతి స్థాయికి ఎదిగిన భారత మాజీ రాష్ట్రపతి స్వర్గీయ డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతి రోజున గురుపూజోత్సవాన్ని జరుపుకుంటామని,డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ ను ఆదర్శంగా తీసుకొని ప్రతిఒక్కరూ ఆయన అడుగుజాడలలో నడవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో నారాయణ కళాశాలకు చెందిన ఏజీఎంలు,డీజీఎంలు,ప్రిన్సిపాల్ లు, అధ్యాపకులు,, సిబ్బంది పాల్గొన్నారు.




## మెరుగైన సమాజం కోసం కృషి చేసే భావి భారత పౌరులను తయారు చేసే వ్యవస్థలో ఉపాధ్యాయులదే కీలకపాత్ర





**దెందులూరు సెప్టెంబర్ 5 నవభూమి :** పెదపాడు మండలం పెదపాడు గ్రామంలో ఆధునికరించిన మండల విద్యాశాఖ అధికారి కార్యాలయాన్ని ప్రారంభించిన దెందులూరు ఎమ్మెల్యే శ్రీ చింతమనేని ప్రభాకర్ గురుపూజ దినోత్సవం సందర్భంగా పెదపాడు మండలంలో ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీతగా ఎంపికైన ఆరుగురు ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించిన దెందులూరు ఎమ్మెల్యే శ్రీ చింతమనేని ప్రభాకర్ గారు...పెదపాడు : గురుపూజోత్సవ దినోత్సవ సందర్భంగా పెదపాడు మండలంలోని ఉత్తమ ఉపాధ్యాయులు ఆరుగురికి దెందులూరు శాసనసభ్యులు శ్రీ చింతమనేని ప్రభాకర్ గారు ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా గౌరవ శాసనసభ్యులు చింతమనేని ప్రభాకర్ గారు మాట్లాడుతూ ఉత్తమ ఉపాధ్యాయులను సన్మానించుకోవడం అదృష్టంగా భావిస్తున్నామని, మెరుగైన సమాజం కోసం కృషిచేసే భావిభారత పౌరులను తయారు చేసే వ్యవస్థలో ఉపాధ్యాయులే కీలకపాత్రని, వారి సేవలు అమోఘమని తెలియజేశారు... మరియు శిథిలావస్థలో ఉన్నటువంటి మండల విద్యాశాఖ అధికారి కార్యాలయాన్ని దాతల సహకారంతో సుమారు 7 లక్షల.50వేల రూపాయలతో నవీకరణ గావించిన మండల విద్యాశాఖ అధికారి సబ్బితి నరసింహమూర్తి గారిని అభినందించటం జరిగింది.. మరియు సన్మాన గ్రహితులను ఎంఈఓ ఆఫీసుకు ఆర్థిక సహకారం అందించిన దాతలకు సైతం ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ స్వయంగా సన్మానించడం జరిగింది... ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ గారపాటి రామ సీత ఎమ్మార్వో కృష్ణజ్యోతి మండల పార్టీ అధ్యక్షులు మరడాని రవి గారు, %వీజూ%2 జంగం రవీంద్ర , దాతలు తరపున సబ్బితి నారాయడు గారు, వీరమాచినేని విజయకుమార్ సహా పలువురు కూటమి నాయకులు మరియు పెద్ద సంఖ్యలో ఉపాధ్యాయులు ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.గురుపూజోత్సవ సందర్భంగా దెందులూరు ఎమ్మెల్యే శ్రీ చింతమనేని ప్రభాకర్ చేతుల మీదుగా సన్మానం అందుకున్న సన్మాన గ్రహీతలు వివరాలు..1. శ్రీమతి నక్కా సరళ కుమారి గారు, ఏపూరు డివి, జిల్లా అవార్డు గ్రహీత 2. శ్రీముసునూరి రామకృష్ణ గారు గుడిపాడు 3. శ్రీ కామా జయప్రకాష్ ఏ ఎల్ పేట, %ాం% టీచర్ 4. శ్రీ కర్రే కుమారి కలపర్రు 5. శ్రీమతి ప్రత్తిపాటి పద్మావతి గారు, జ్యోతి ప్రైమరీ స్కూల్ రిటైర్ టీచర్, అప్పన వీడు 6. మాగంటి వర వెంకట జయలక్ష్మి వీరమ్మ కుంట %ాం% టీచర్ 7. శ్రీమతి %% నాగ వెంకట పద్మావతి , కొత్తముప్పర్రు లను వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గారపాటి రామసీత, దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ చేతుల మీదుగా ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు.

## ప్రముఖ విలేకరి డాక్టర్ షేక్ వలి సాహెబ్ అంతిమయాత్రలో పాల్గొన్న కాంగ్రెస్ నేతలు



**ఎర్రగొండపాలెం, సెప్టెంబర్ 5 (నవభూమి):** యర్రగొండపాలెం పట్టణ ప్రముఖ విలేకరి డాక్టర్ షేక్ వలి సాహెబ్ అంతిమ యాత్రలో కాంగ్రెస్ పార్టీ నేతలు ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా ప్రకాశం జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అధ్యక్షులు షేక్ సైదా, యర్రగొండపాలెం నియోజకవర్గ కోఆర్డినేటర్ యూత్ కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి పాలపర్తి విజేష్ రాజ్, కేకేసి రాష్ట్ర చైర్మన్ దర్శి నియోజకవర్గ కోఆర్డినేటర్ కైపు వెంకట కృష్ణా రెడ్డి, జిల్లా పార్టీ ఉపాధ్యక్షులు మేడబలిమి వెంకటేశ్వర్లు, జిల్లా పార్టీ ప్రధాన కార్యదర్శి ఎరిగినేని వెంకట నరసయ్య, రాష్ట్ర యూత్ కాంగ్రెస్ సోషల్ మీడియా ఇంచార్జి దుగ్గేంపూడి బాలకృష్ణ రెడ్డి, జిల్లా మైనారిటీ సెల్ ప్రధాన కార్యదర్శి షేక్ మహబూబ్ వలి, జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు రెహానా భాను తదితరులు పాల్గొన్నారు.

## స్వచ్ఛ ఆంధ్రప్రదేశ్ కార్పొరేషన్ డైరెక్టర్‌కు అభినందనలు

**అద్దంకి,సెప్టెంబర్ 5 (నవభూమి):** స్వచ్ఛ ఆంధ్రప్రదేశ్ కార్పొరేషన్ డైరెక్టర్‌గా చిన్ని శ్రీనివాసరావు నియమితులైన సందర్భంగా అద్దంకి పట్టణం, మండలంలోని నాయకులు ఆయనను కలిసి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో అద్దంకి సీనియర్ నాయకుడు దామా హనుమంతరావు, 11వ వార్డు ఇన్చార్జి లహరి, మునిసిపల్ స్టాండింగ్ కౌన్సిల్ మరియు ముస్లిం సంక్షేమ సంఘం రాష్ట్ర లీగల్ ఇన్చార్జ్ షేక్ అబ్దుల్ జబ్బర్, 19వ వార్డు ఇన్చార్జి మొహిద్దిన్, అద్దంకి పట్టణ ముస్లిం మైనారిటీ ప్రధాన కార్యదర్శి షేక్ రసూల్, అలాగే పట్టణంలోని పలువురు నాయకులు పాల్గొన్నారు.



నవభూమి
www.navabhoomidaily.in
7 | విజయవాడ
శనివారం
06 । సెప్టెంబర్ । 2025

# కాపు కళ్యాణ మండలంలో గురువులకు సత్కారం



**బాపట్ల – నవభూమి :** బాపట్ల పట్టణం కాపు కళ్యాణ మండపంలో విద్యాశాఖ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఉపాధ్యాయ దినోత్సవం కార్యక్రమంలో బాపట్ల జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి తో కలిసి బాపట్ల నియోజకవర్గం ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు , బాపట్ల పార్లమెంట్ సభ్యులు తెన్నేటి కృష్ణ ప్రసాద్ పాల్గొన్నారు. ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసి ఉపాధ్యాయుల దినోత్సవాన్ని ప్రారంభించారు. 33 మంది ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులకు పురస్కారాలతో పాటు సన్మానం చేశారు. ఉపాధ్యాయుల ప్రాముఖ్యతను వివరిస్తూ వివిధ పాఠశాలల విద్యార్థినీలు చేసిన నృత్య ప్రదర్శనలు ఎంతగానో ఆలరించాయి.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పిల్లలకు విద్యాబుద్ధులతో పాటు ప్రయోజకులను చేసే గొప్ప బాధ్యత ఉపాధ్యాయులదేనని బాపట్ల శాసనసభ్యులు వేగేశన నరేంద్ర వర్మ రాజు అన్నారు. వినూత్నమైన ఆలోచనలతో విద్యాబుద్ధులు అందించి దేశానికి సంపదను కూర్చేది ఉపాధ్యాయులేనన్నారు. రాష్ట్రపతిగా పనిచేసిన సర్వేపల్లి రాధాకృష్ణన్ ఉపాధ్యాయ వృత్తికి వన్నెతెచ్చారని, నేటి విద్యార్థులకు ఆదర్శప్రాయుడన్నారు. దేశ భవిష్యత్తులో ఉపాధ్యాయుల పాత్ర కీలకమన్నారు. చిన్నపిల్లలకు క్రమశిక్షణ, పట్టుదల, నిజాయితీ, సామాజిక స్పృహ వంటి అంశాలపై అవగాహన కల్పించి మంచి పౌరులనుగా తీర్చిదిద్దేది ఉపాధ్యాయులేనన్నారు.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ పోతుల సునీత, బావుడా చైర్మన్ సలగల రాజశేఖర్ బాబు, చేనేత కార్పొరేషన్ చైర్మన్ డాక్టర్ సజ్జ హేమలత,ఆర్ .డీ.ఓ గ్లోరియా, డీఈవో పురుషోత్తం,సమగ్ర శిక్ష అభియాన్, ఏపీసి నాగిరెడ్డి, వివిధ శాఖల అధికారులు, ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

# డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ ఆదర్శం స్ఫూర్తిదాయకం


### జడ్పీ చైర్పర్సన్ బోయ గిరిజమ్మ



**అనంతపురం సెప్టెంబర్ 05 నవభూమి:** స్థానిక ఆర్ట్స్ కళాశాలలోని డ్రామా హాలు నందు జిల్లా విద్యాశాఖ వారి ఆధ్వర్యంలో నిర్వహించిన "జిల్లా ఉత్తమ ఉపాధ్యాయుల పురస్కారాలు" – 2025 కార్యక్రమంలో ఉమ్మడి అనంతపురం జిల్లా పరిషత్ చైర్పర్సన్ బోయ గిరిజమ్మ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మొదటగా సర్వేపల్లి రాధా కృష్ణ చిత్ర పటానికి పుష్ప నివాళులు అర్పించారు. అనంతరం సభను ఉద్దేశించి చైర్మన్ బోయ గిరిజమ్మ మాట్లాడుతూ, సర్వేపల్లి రాధాకృష్ణ జయంతిని పురస్కరించుకుని గురుపూజోత్సవం నిర్వహించుకోవడం, ఉత్తమ సేవలు అందించిన గురువులను సత్కరించుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని సమాజంలో మంచి చెడుల తేడాలను తెలియజేస్తూ,సమ సమాజ స్థాపనకు, గొప్ప విద్యావంతులను తయారు చేస్తున్న గొప్ప శక్తి గురువులే అని కొనియాడారు. అనంతరం ఉత్తమ సేవలు అందించిన ఉపాధ్యాయులకు మెమెంటోలను, ప్రశంసా పత్రాలను అందించారు. ఈ కార్యక్రమంలో అనంతపురము సాధన సభ్యులు, జిల్లా కలెక్టర్ వినోద్ ఐ.ఏ.యస్ జిల్లా విద్యాశాఖ అధికారులు డిఆర్డిఏ పీడీ విద్యాశాఖ సిబ్బంది, ఉపాధ్యాయులు ఇతర పుర ప్రముఖులు పాల్గొన్నారు.

# వినాయక లడ్డు వేలంపాటలు పడుకున్న భక్తులు సత్కారాలు





**ఉప్పలగుప్తం (నవభూమి)** గోల్లవెల్లి సిద్ది వినాయక స్వామి వారి లడ్డు వేలంపాటలో పాల్గొని 68,000 రూపాయలకు కైవసం చేసుకున్న కీ"శే" సలాది పల్లంరాజు కుమారుడు రాంబాబు మనవళ్ళు మరియు కుటుంబ సభ్యులు దక్కించుకున్నారా అలాగే ఉప్పలగుప్తం,కామరాజుపేట, వర సిద్ధ వినాయక 11 మహెూత్సవం సందర్భంగా అయితా బత్తుల నాగరాజు నాగలక్ష్మి దంపతులు 10100 లడ్డు వేలం దక్కించుకున్నారు ఉప్పలగుప్తం గణేష్ సెంటర్ నందు రెండు లడ్డు పాటలు వేళంగా చిక్కం వెంకటేశ్వరరావు అలియాస్ బుజ్జి 5500, గాలిదేవ సురేష్ కుమార్,9000 పాటన దక్కించుకున్నారు పడుకున్నభక్తులకు ఉత్సవ కమిటీలు సత్కరించడం జరిగింది

# ప్రతి శుక్రవారం అబ్దుల్ కలాం ఫౌండేషన్ సేవలు



**బాపట్ల – నవభూమి :** అబ్దుల్ కలాం ఫౌండేషన్ కర్లపాలెం ద్వారా ప్రతి శుక్రవారం సేవా కార్యక్రమాలు నిర్వహిస్తామని ఫౌండేషన్ ప్రెసిడెంట్ ,గ్రామ ఉప సర్పంచ్ పఠాన్ అహ్మద్ బాష తెలిపారు.కర్లపాలెం అబ్దుల్ కలాం ఫౌండేషన్ ఆధ్వర్యంలో కర్లపాలెం మండలం చింతాయపాలెం రాళ్ళ చెరువు వద్ద ఇరువురు నిరు పేద కుటుంబాలకు 20 కేజీలు బియ్యం అందజేశారు.ఈ సందర్భంగా పఠాన్ అహ్మద్ బాష మాట్లాడుతూ పేదలకు ప్రతి శుక్రవారం బియ్యం ,నిత్యావసర సరుకులు ,దుప్పట్లు ,అనారోగ్యంగాఉన్న వారికి ఆర్థిక చేయూత అందించడం చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ పిట్ల వేణుగోపాల్ రెడ్డి, మోహిద్దీన్ బేజ్ ,బాల సుబ్రహ్మణ్యం,మాజీ కో ఆప్షన్ సభ్యులు బాష,షేక్ ఇబ్రహీం,షేక్ బహదూర్ తదితరులు పాల్గొన్నారు

# ఘనంగా మిలాదున్నబీ పండుగ

**ఆత్మకూరు నవభూమి ఆగస్టు 5:** ఆత్మకూరు నియోజకవర్గంలో మిలాదున్ నబీ పండుగను ముస్లిం సోదరులు ఘనంగా జరుపుకున్నారు. ముఖ్యంగా ముస్లింల అత్యధికంగా ఉన్న అనువసముద్రంపేటలో వేలాదిమంది ముస్లిం సోదరులు జండాలు చేత పట్టి ర్యాలీ నిర్వహించారు. స్థానిక నగర ఖానా సెంటర్ నుంచి బస్టాండ్ సెంటర్ వరకు అనంతరం దర్గా సెంటర్ మీదుగా తిప్ప పైకి ర్యాలీ నిర్వహించారు. తిప్పపై ఉన్న బురుజు మీద జెండా పాతారు. ప్రత్యేక ప్రార్థనలు చేశారు అనంతరం మిఠాయిలు పంచిపెట్టారు. రాత్రికి దర్గా సెంటర్లో దర్గా వెల్ఫేర్ కమిటీ ఆధ్వర్యంలో ముస్లిం పెద్దల సహకారంతో వేలాదిమందికి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. చాకోబార్



## యూరియా అక్రమ రవాణాకు

# పాల్పడే వారిపై కఠిన చర్యలు


- తగిన మోతాదులో యూరియా వాడకంపై రైతులకు అవగాహన కల్పించాలి
- జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి



**అనంతపురం,సెప్టెంబర్ 05 నవభూమి:** యూరియా అక్రమ రవాణాకు పాల్పడే వారిపై కఠిన చర్యలు ఉంటాయని, తగిన మోతాదులో యూరియా వాడకంపై రైతులకు అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్ సూచించారు.శుక్రవారం శింగనమల మండలంలోని నాయనపల్లిక్రాస్ లో ఉన్న శ్రీ లక్ష్మీ నరసింహ ఆగ్రో ఏజెన్సీస్ షాపును ఆకస్మిక తనిఖీ చేసి యూరియా స్టాక్ ఓపెనింగ్ బ్యాలెన్స్, అమ్మిన స్టాక్, బ్యాలెన్స్ తదితర అంశాలను నిశితంగా పరిశీలించి యూరియా లభ్యతపై, వాడకంపై స్థానిక రైతులతో మాట్లాడి జిల్లా కలెక్టర్ పలు సూచనలు అందజేశారు. ఇందులో భాగంగా మండల వ్యవసాయ అధికారి, మార్క్ ఫెడ్, సీఎస్డిటి, ఏఎస్ఐ, తదితర అధికారులు షాపులో జాయింట్ పరిశీలన చేశారు. ఈ సందర్భంగా షాపునకు ఎన్ని బ్యాగుల యూరియా వచ్చింది, ఎన్ని బ్యాగులు అమ్మారు, షాపులో ఏ రకాల పురుగు మందులు, ఎరువులు ఉన్నాయి, యూరియా ధర ఎంత, ఎన్ని బ్యాగులు అమ్మారు, ఈ ఏడాది ఎంత అమ్మారు, ఎన్నేళ్ల నుంచి యూరియా అమ్ముతున్నారు, రైతులు వచ్చి యూరియా అడుగుతున్నారా, రైతు సేవా కేంద్రంలో యూరియా ఉందా, తదితర వివరాలను షాపు యజమాని ఓబులు నాయుడుతో జిల్లా కలెక్టర్ అడిగి తెలుసుకుని షాపును తనిఖీ చేశారు. రైతులతో మాట్లాడుతూ పొలాల్లో ఏ పంట పెట్టారు, యూరియా పరిస్థితి ఎలా ఉంది, రైతులు ఎక్కువ యూరియా కావాలని అడిగితే ఏం చేస్తారు, తదితర వివరాలు ఆరా తీశారు. ఇక్కడ ఎలాంటి లోపదోషాలు కనిపించలేదన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ యూరియా, ఇతర ఎరువులకు సంబంధించి ఎక్కడా ఇబ్బంది లేకుండా తగిన చర్యలు తీసుకుంటామన్నారు. రైతులు ఎవరూ మోతాదుకు మించి యూరియా ఎక్కువ వాడరాదన్నారు. రైతులు ఎవరైనా అధికంగా యూరియా కావాలని అడిగినా పంటకు సరిపడా మాత్రమే తీసుకోవాలని తెలియజేయాలన్నారు. జిల్లాలో అగ్రికల్చర్, పోలీస్, సివిల్ సప్లై, రెవెన్యూ అధికారులతో జాయింట్ టాస్క్ ఫోర్స్ కమిటీ ఏర్పాటు చేసి యాదృచ్ఛికంగా కొన్ని షాపులను తనిఖీ చేయడం జరుగుతుందన్నారు. ఆయా షాపుల ఓపెనింగ్ బ్యాలెన్స్, క్లోజింగ్ బ్యాలెన్స్, వేమెంట్, తదితర అంశాలను తనిఖీ చేసి.. ఆయా షాపులకు వస్తున్న రైతులతో ఫీడ్బ్యాక్ తీసుకోవడం జరుగుతుందన్నారు. జిల్లాలో సెప్టెంబర్ నెలలకు సంబంధించి 6,900 మెట్రిక్ టన్నుల యూరియా అవసరముంటే ఇప్పటికే 2,951 మెట్రిక్ టన్నుల యూరియా అందుబాటులో ఉన్నదని, మొన్నకుడా 600 మెట్రిక్ టన్నుల యూరియా రావడం జరిగిందని తెలిపారు. తనతో పాటు జాయింట్ కలెక్టర్, జిల్లా అధికారులు మరియు గ్రామ స్థాయి అధికారులు కూడా ఎప్పటికప్పుడు పర్యటనలు చేస్తూ క్షేత్రస్థాయిలో పరిస్థితిని తెలుసుకొని ఎక్కడ కూడా యూరియా గురించి ఆందోళన వద్దని అందరికీ సమాచారం తెలియజేస్తున్నామన్నారు. ఎక్కడ ఇబ్బందులు కలుగుతున్నాయో వాటిని పరిష్కారం చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.అనంతరం శింగనమల మండలంలోని పి.జలాలపురం గ్రామం పరిధిలో రైతు ఎన్.సుబ్బరాయుడు పొలంలో చీని పంటను జిల్లా కలెక్టర్ తనిఖీ చేశారు. చీని పంట విత్తనాలను ఎక్కడ కొన్నారు, ఎన్ని ఎకరాల్లో పంట సాగు చేశారు, తదితర వివరాలను రైతుని అడిగి తెలుసుకున్నారు. పంటకు వేరుకుళ్ళు తెగులు సోకగా, పంట వెరైటీకి జబ్బు తట్టుకునే శక్తి తక్కువగా ఉందని, ఇలాంటి వెరైటీ కొనరాదని రైతులకు తెలియజేయాలని, రైతులందరికీ ఈ విషయం తెలిసేలా ప్రచారం చేయాలని ఉద్యాన శాఖ డీడిని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ఏ రకమైన అంతర్ పంటలు సాగు చేయవచ్చు అనేది రైతులకు తెలపాలని సూచించారు. చీని పంటకు జబ్బు వస్తే ఏం చేయాలి, ఎలాంటి ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలనేది రైతులకు ఎప్పటికప్పుడు సూచనలు అందజేయాలన్నారు. గ్రామస్థాయిలో అధికారులు యాక్టివ్ గా క్షేత్రస్థాయిలో తిరిగి రైతులతో మాట్లాడి తగిన సలహాలు ఇవ్వాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు.ఈ కార్యక్రమంలో హార్టికల్చర్ డిడి ఉమాదేవి, ఏపిఎంఐపి పిడి రఘునాథరెడ్డి, మార్క్ ఫెడ్ డిఎం పెన్నేశ్వరి, తహసీల్దార్ శేషారెడ్డి, ఏఓ అన్వేష్ కుమార్, సిఎస్డిటి చంద్రకళ, ఏఎస్ఐ చిదంబరయ్య, హార్టికల్చర్ అధికారి శైలజ, విలేజ్ హార్టికల్చర్ అసిస్టెంట్ నేత్రావతి, ఆయా శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

- సూపర్ సిక్స్ హామీలను సూపర్ హిట్ చేశాం
- రాష్ట్ర ఎక్సైజ్ గనుల శాఖ మంత్రి కొల్లు రవీంద్ర



**అనంతపురం ,సెప్టెంబర్ 05 నవభూమి:** రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ప్రజల సంక్షేమం కోసం అనేక పథకాలను అమలు చేస్తున్నట్లు తెలిపారు. అలాగే సూపర్ సిక్స్ హామీలను సూపర్ హిట్ చేశామని మంత్రి పేర్కొన్నారు. ముఖ్యంగా ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీ నిలబెట్టుకున్నందుకు ఎంతో సంతోషంగా ఉందని గత ఐదేళ్లు ఎన్నో కష్టాలు ఎదుర్కొన్నామని దీని ఫలితంగా ప్రజలు కూటమి ప్రభుత్వాన్ని ఆశీర్వదించినట్లు మంత్రి తెలిపారు.అనంతపురంలో ఈనెల 10న నిర్వహించనున్న సూపర్ సిక్స్ సూపర్ హిట్ విజయోత్సవ కార్యక్రమంరాష్ట్రస్థాయి సభ నిర్మాణఏర్పాట్లనుపరిశీలానార్థం మంత్రి జిల్లా పర్యటనకు విచ్చేశారు. స్థానిక రోడ్లు భవనాల శాఖ విశ్రాంతిభవనం లో అలాగే జిఎంఆర్ ఇంద్రప్రస్థ మైదానంలో జరిగే ముఖ్యమంత్రి సభ వద్ద మీడియా ప్రతినిధులతో వేరువేరుగా పలు విషయాలను మంత్రి వెల్లడించారు.ఈ సందర్భంగా మంత్రి పాత్రికేయులతో మాట్లాడుతూ ఎన్నికల్లో ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తున్నామని తెలిపారు. ఈ రాష్ట్రాన్నిఅన్నివిధాలఅభివృద్ధి పథంలో తీసుకెళ్ళేందుకు కూటమి ప్రభుత్వంచిత్తశుద్ధితో కట్టుబడి ఉందని మంత్రి తెలిపారు. ముఖ్యంగా హామీ మేరకు జూలై నుండేరూ.4000 పెన్షన్ అందించామని, దివ్యాంగులకు రూ. 6000 , పూర్తిగా అనారోగ్యాల కారణంగా కదలని స్థితిలో ఉన్న వారిని అర్హులుగా గుర్తించి వారికి రూ. 15000 చొప్పునపెన్షన్అందిస్తున్నామని అలాగే దీపం పథకంతో సుమారు 2 కోట్ల మందికి ఉచితంగా గ్యాస్ సిలిండర్లను అందించడం జరుగుతున్నదని తల్లికి వందనంతో ప్రతి బిడ్డకి ఆర్థిక సాయం , అన్నదాత సుఖీభవ పథకంతో 67 లక్షల మంది రైతులకు ఆర్థిక భరోసా అందించామని ఉచిత బస్సు పథకంతో ప్రతి మహిళకు తోడుగా ఉంటున్నామని, మెగా డీఎస్సీ ద్వారా 16 వేల టీచర్ల పోస్టులు భర్తీచేయుటకు చర్యలు తీసుకున్నామని అన్న క్యాంటీన్లతో పేదల కడుపు నింపుతున్నామని ఉచిత ఇసుక అమలుతో భవన నిర్మాణరంగాన్నిఆదుకున్నామని, మద్యం షాపుల్లో గీత కులాల వారికి 10 శాతం రిజర్వేషన్లు కల్పించామని ఏడాది కూటమి పాలనలో రాయలసీమకు హంద్రీ నీవా ద్వారా నీళ్లు వచ్చాయని గతంలో ఎన్నడూ లేని విధంగా రాష్ట్రానికి పరిశ్రమలు , పెట్టుబడులు వస్తున్నాయని ఇలాంటి బృహత్తర కార్యక్రమాలను ఈనెల 10న ముఖ్యమంత్రి సభలో ప్రజలకు అవగాహన కల్పించడం జరుగుతుందని మంత్రి తెలిపారు.తమ ప్రభుత్వం ప్రజలకు అన్ని విధాల మంచి చేస్తుంటే గత పాలకులు బురదజల్లే కార్యక్రమాలు చేస్తున్నారని మంత్రి పేర్కొన్నారు. గత ప్రభుత్వం ప్రజల సంక్షేమాన్ని విస్మరించిందని మంత్రి తెలిపారు. అంతేగాక ప్రస్తుతం ఆయా నియోజకవర్గాలలో ఉన్న గ్రామాలలో బీటీ రోడ్లు డ్రైనేజీలు, గోపురం షెడ్లు, సిసి రోడ్లు తదితర ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు పూర్తి చేస్తున్నట్లు మంత్రి పేర్కొన్నారు. రానున్న రోజుల్లో మరిన్ని అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలకు కూటమి ప్రభుత్వం కృషి చేస్తున్నట్లు మంత్రి కొల్లు రవీంద్ర తెలిపారు.ప్రజలకు ఏడాది పాలనలో సాధించిన ఘనతను వివరించడమే సూపర్ సిక్స్ – సూపర్ హిట్ రాష్ట్రస్థాయి సభ నిర్వహణ ముఖ్య ఉద్దేశం అన్నారు. అనంతపురంలో జరిగే సభలో కనివిని ఎరుగని రీతిలోపెద్దఎత్తునలక్షలాదిమంది హాజరవుతున్నట్లు మంత్రి తెలిపారు.ఈ సందర్భంగా సభా వేదిక, జోరుగా సాగుతున్న వివిధ పనులను మంత్రి పరిశీలించి ముఖ్య నాయకులతో పలు అంశాలపై చర్చించారు. అలాగే భద్రత ఏర్పాట్లు , సభకు హాజరయ్యే వారికి వసతుల కల్పన , హెలిపాడ్ ఏర్పాట్లు తదితర విషయాలను స్థానిక ఎమ్మెల్యే దగ్గుపాటి వెంకట ప్రసాద్ ద్వారా మంత్రి అడిగి తెలుసుకున్నారు. నాయకులు సమన్వయంతో ముఖ్యమంత్రి సభను విజయం చేయాలని మంత్రి కోరారు.మంత్రితోపాటు హిందూపురం పార్లమెంటు సభ్యులు బి.కె. పార్థసారథి, రాష్ట్ర కార్మిక సంక్షేమ బోర్డు చైర్మన్ వెంకట శివుడు యాదవ్ , ఆప్కాబ్ చైర్మన్ గండి వీరాంజనేయులు, ఆర్టీసీ రాయలసీమ జోన్ చైర్మన్ పూల నాగరాజు, సెంట్రల్ బ్యాంక్ చైర్మన్ , ముంటిమడుగు కేశవరెడ్డి అహుడ చైర్మన్ టి సి వరుణ్ పలువురు నాయకులు వివిధ కార్పొరేషన్ల డైరెక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

# కూటమి ప్రభుత్వంలో రైతులకు తీవ్ర ఇబ్బందులు





**బాపట్ల – నవభూమి :** కూటమి ప్రభుత్వంలో రైతులకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని రైతులకి చేరవలసిన యూరియా కట్టలు కూటమి నాయకుల ఇళ్లల్లోకి చేరుతున్నాయని మాజీ మంత్రి వైసీపీ జిల్లా అధ్యక్షుడు మెరుగ నాగార్జున,మాజీ డిప్యూటీ స్పీకర్ కోన రఘుపతి కూటమి ప్రభుత్వం పై తీవ్ర విమర్శలు చేశారు.చరిత్రలో మునుపెన్నడు లేని విధంగా రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని అన్నారు. శుక్రవారం బాపట్ల వైసీపీ పార్టీ కార్యాలయంలో ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అసమర్థతతో వ్యవసాయ సాగు తగ్గుతుందన్నారు. కూటమి ప్రభుత్వంలో రైతులు ఎరువుల సంక్షోభాన్ని ఎదుర్కొంటున్నారని విమర్శించారు. యూరియా సహ ఎరువులు కొరతను రైతుల ఎదుర్కొంటున్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరారు. ఖరీఫ్ సీజన్ ప్రారంభమై నాలుగు నెలలు గడుస్తున్న రైతులకు యూరియా అందుబాటులో లేకపోవడం దుర దృష్టకరమన్నారు. రాష్ట్రంలో ఏ ప్రాంతంలో చూసిన యూరియా, కాంప్లెక్స్ ఎరువులు అందుబాటులో లేక రైతులు ఆందోళన చెందుతున్నారని చెప్పారు. ప్రభుత్వం యూరియా నిల్వలు సమృద్ధిగా ఉన్నాయని చెప్పటం పట్ల అసహనం వ్యక్తం చేశారు. రైతు సేవా కేంద్రాలు, ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘాల వద్ద రైతులు ఎరువులు కోసం ఎదురుచూస్తున్నారని చెప్పారు. రాష్ట్రవ్యాప్తంగా రైతులకు వెంటనే సరిపడా ఎరువులను అందుబాటులో ఉంచాలని యూరియా కొరతను వెంటనే నివారించాలని కూటమి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఎరువుల బ్లాక్ మార్కెట్ ను నియంత్రించాలని బ్లాక్ మార్కెట్ తరలించే లైసెన్సులు రద్దు చేయాలని వారిపై కేసులు నమోదు చేసి అరెస్టు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు కాగిత సుధీర్, జిల్లా ఉపాధ్యక్షులు కోకి రాఘవ రెడ్డి, జోగి రాజా, బోలిమేర అనిల్,వడ్డీముక్కల డేవిడ్, తన్నీరు అంకమ్మరావు, మాల్యాద్రి, మండే విజయ్ కుమార్,వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# సీయం సహాయ నిధి చెక్కులు పంపిణీ





**బాపట్ల – నవభూమి :** పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో పట్టణంలో అర్హులైన 26 మంది లబ్ధిదారులకు వైద్య ఖర్చుల సహాయార్థం సీయం సహాయ నిధి నుండి వచ్చిన రూ.16,84,405 విలువ గల చెక్కులను ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ శుక్రవారం పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ మాట్లాడుతూ ఇది ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సంక్షేమ దృక్పథానికి నిదర్శనమని ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ పేర్కొన్నారు.కూటమి ప్రభుత్వం ఏర్పడ్డాక ప్రజా సమస్యలు త్వరగతిన పరిష్కరిస్తూ, ప్రజలకు అన్ని విధాలుగా సహాయ సహకారాలను అందిస్తుందన్నారు.కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే ప్రజలకు వైద్య ఖర్చుల నిమిత్తం ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా బాధిత కుటుంబాలకు,నిరుపేద కుటుంబాలకు సీయం సహాయ నిధి అందజేసి కూటమి ప్రభుత్వం వారికి ఆపదలో అండగానిలుస్తుందన్నారు.వైద్య ఖర్చులు భరించలేని కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా మద్దతు ఇవ్వడం ప్రభుత్వ బాధ్యతగా భావిస్తామని,అర్హులైన మధ్యతరగతి పేద కుటుంబాలు సీయం సహాయ నిధి కోసం దరఖాస్తు చేసుకోగలరని ఈ సందర్భంగా తెలియజేశారు.మరింత మందికి ఈ సహాయం అందేలా కృషి చేస్తామని తెలిపారు.

# వ్యవసాయ మిషన్ డైరెక్టర్ నాగినేనినీ కలిసిన జబ్బర్: టిడిపి నాయకులు



**అద్దంకి, సెప్టెంబరు 5 (నవభూమి):** ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ మిషన్ కార్పొరేషన్ డైరెక్టర్గా నియమితులైన నాగినేని రామకృష్ణ ను శుక్రవార తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు దామా హనుమంతరావు, 11వ వార్డు కౌన్సిలర్ లహరి, అద్దంకి మునిసిపల్ స్టాండింగ్ కౌన్సిల్ మరియు ముస్లిం సంక్షేమ సంఘం రాష్ట్ర లీగల్ ఇంచార్జ్ షేక్ అబ్దుల్ జబ్బర్, అద్దంకి పట్టణ ముస్లిం మైనారిటీ ప్రధాన కార్యదర్శి షేక్ రసూల్, 19వ వార్డు ఇన్చార్జి షేక్ మొహిద్దిన్, అలాగే పట్టణంలోని టిడిపి నేతలు, కలిసి అభినందనలు తెలియజేశారు.ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ, రైతుల సంక్షేమం కోసం కొత్త బాధ్యతల్లో రామకృష్ణ సమర్థవంతంగా పని చేస్తారనే నమ్మకం ఉందని అన్నారు.

# రోడ్డుపై ఆవులు.. చోదకుల అవస్థలు



**బాపట్ల – నవభూమి :** పట్టణంలోని ప్రధాన రహదారులపై రాత్రిళ్లు ఆవులు తిష్ట వేస్తున్నాయి. వందల సంఖ్యలో రోడ్డుపై అడ్డంగా పడుకుంటుండటంతో వాహచన చోదకులు, పాదచారులు ఇబ్బందులు పడుతున్నారు. ఏమ్రాతం అదుపు తప్పినా ప్రమాదం సంభవించే అవకాశం ఉంది. పట్టణ శివారు ప్రాంతాల్లో కాదు పట్టణంలోని అంబేద్కర్ సర్కిల్, పాత బస్టాండ్, గడియార స్తంభం అను రహదారులపై ఆవులు తిష్ట వేస్తున్నాయి.– ఆవులు ట్రాఫిక్కు ఇబ్బందులు కలిగిస్తున్నా మునిసిపల్ అధికారులు పట్టించుకోవడం లేదని స్థానికులు ఆరోపిస్తున్నారు. గతంలో ప్రమాదాలు సంభవించి చోదకులు గాయపడ్డారని, ఇప్పటికైనా స్పందించాలని కోరుతున్నారు.

# ముఖ్యమంత్రి పర్యటన నేపథ్యంలో హెలిప్యాడ్లలో ఏర్పాట్ల పరిశీలన

**అనంతపురం సెప్టెంబర్ 05 నవభూమి:** రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అనంతపురం జిల్లా పర్యటన నేపథ్యంలో శుక్రవారం సాయంత్రం నగరంలోని అనంతపురం – బెంగుళూరు జాతీయ రహదారిలో టాటా మోటార్స్ ఎదురుగానున్న స్థలంలో ఏర్పాటు చేస్తున్న రెండు హెలిప్యాడ్ లలో ఏర్పాట్లను ఎమ్మెల్సీ, ముఖ్యమంత్రి పర్యటన కోఆర్డినేటర్ మంతెన సత్యనారాయణ, జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, , జిల్లా ఎస్పీ పి.జగదీష్, అసిస్టెంట్ కలెక్టర్ సచిన్ రహర్, తదితరులు పరిశీలించారు.ఈ సందర్భంగా మ్యాప్ ద్వారా హెలిప్యాడ్ లలో చేపడుతున్న ఏర్పాట్లను అడిగి తెలుసుకుని వారు పలు సూచనలు జారీచేశారు. హెలిప్యాడ్ లలో చుట్టూ రేకుల షెడ్స్ తొలగించాలి.. ఇంకొక లేయర్ మట్టి వేసి రోల్ చేసి ఎక్కువ వాటరింగ్ చేయాలని సూచించారు. శనివారం పూర్తిస్థాయిలో పనులు చేపట్టాలన్నారు.ఈ కార్యక్రమంలో ఆర్డీఓ కేశవ నాయుడు, ఆర్.అండ్.బి ఎస్ఈ మురళీకృష్ణ, ఈఈ రాజగోపాల్, డిఈ కాటమయ్య, తహసిల్దార్ హరికుమార్, మండల సర్వేయర్ రఘునాథ్, తదితరులు పాల్గొన్నారు.



